కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్, మచిలీపట్నం

నెం.పిఎసియస్/కంప్యూటరైజేషన్/2025-26 తేది:24.04.2025.

సర్క్యులరు

విషయము : కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు-పి.ఎ.సి.యస్ కంప్యూటరైజేషన్- ePACSగా మారిన పి.ఎ.సి.యస్ నందు Day End process - 31.03.2025 నిమిత్తము బ్రాంచీలకు మార్గదర్శకములను తెలియజేయుట - గురించి.

సూచిక: 1. కేంద్ర కార్యాలయ సర్క్యులరు నెం.పిఎసియస్/కంప్యూటరైజేషన్/2025-26 తేది:21.04.2025.
2. ఆప్కాబ్ వారి - పి.ఎ.సి.యస్ యొక్క 2024-25 ఆర్థిక సంవత్సరపు ముగింపు విధానము తెలుపు Standing Operational Procedure(SOP).

పై సూచిక దాఖలా ePACSగా మారిన తర్వాత మాన్యువల్ రికార్డులను పూర్తిగా తొలగించవలసియున్నదని లేనియెడల పూర్తి బాధ్యత బ్రాంచి హెడ్స్ మరియు సూపరువైజర్లు తీసుకొనవలెనని ఆదేశించడమైనది.

సూచిక 2 దాఖలా 31.03.2025నకు ముందు ePACSగా మారిన పి.ఎ.సి.యస్‌లు Year ending process ERP Portal నందు పూర్తిచేయవలసియున్నదని ఆప్కాబ్ వారు ఆదేశించడమైనది.

2024-25 సంవత్సరము ముగిసిననూ ఇంకనూ కొన్ని బ్రాంచీలు పి.ఎ.సి.యస్‌లకు R-Memos జారీచేయుటలో జాప్యము చేయుచున్నవని పి.ఎ.సి.యస్‌ల నుండి కేంద్ర కార్యాలయమునకు పిర్యాదులు వచ్చుచున్నవి. కావున, అందరు బ్రాంచి హెడ్స్ మరియు సూపరువైజర్లు పి.ఎ.సి.యస్ కంప్యూటరైజేషన్ ప్రాజెక్టునకు సంబంధించిన అన్ని (SOP) లు క్షుణ్ణంగా తెలుసుకుని, పి.ఎ.సి.యస్‌ల నందు అమలు జరుగులాగున చూడవలసినదిగా ఆదేశించడమైనది.

పి.ఎ.సి.యస్ కంప్యూటరైజేషన్ ప్రాజెక్టు నందు పాటించవలసిన నియమ నిబంధనలు:

1. 2024-25 ఆర్థిక సంవత్సరపు R-Memos వెంటనే పి.ఎ.సి.యస్‌నకు జారీచేయవలెను.
2. పి.ఎ.సి.యస్ నందు మాన్యువల్ రికార్డులు పూర్తిగా తొలగించు విధముగా చర్యలు తీసుకొనవలెను.
3. ERP Portal నందు పి.ఎ.సి.యస్‌లు ప్రతి రోజు Log in అయ్యి సంఘము యొక్క లావాదేవీలను Online నందు నమోదు పరచి ప్రతి రోజు logout చేసి day end చేయువిధముగా చూడవలెను.
4. System Generated Receipts మాత్రమే రైతులకు యిచ్చులాగున చూడవలెను. బ్రాంచీలు మరియు పి.ఎ.సి.యస్ నందు గల అన్ని మాన్యువల్ రశీదు పుస్తకములను వెంటనే కేంద్ర కార్యాలయము నందు గల కేర్‌టేకర్ సెక్షన్‌కు సరెండర్ చేయవలసినదిగా అందరు బ్రాంచి హెడ్స్ మరియు సూపరువైజర్లను ఆదేశించడమైనది.

ఇంకా వుంది.....

5. తేది.31.03.2025నకు Year end process పూర్తి చేయని పి.ఎ.సి.యస్‌లు Non Credit కార్యకలాపములకు సంబంధించి మాన్యువల్ రికార్డును ERP Portal నందు గల రికార్డుతో సరిచూసుకొని Year end చేయవలసినదిగా సూచించడమైనది.
6. ప్రతి రోజు జరుగు లావాదేవీల తాలుకు Trail Balanceను విధిగా పరిశీలించి డి.సి.సి.బి రికార్డుతో సరిచూసుకొనవలెను.
7. ERP Portal నందు Technical సమస్యలు వచ్చిన యెడల DPMU సభ్యులను సంప్రదించి, వాటిని సరిచేసుకొనవలెను.

కావున, అందరు బ్రాంచి చీఫ్ మేనేజర్లు/మేనేజర్లు, సూపరువైజర్లు మరియు PACSల సి.ఇ.ఓలు పైన తెలుపబడిన విషయములను జాగ్రత్తగా పరిశీలించి వారి బ్రాంచి పరిధిలో గల పి.ఎ.సి.యస్‌ల నందు అమలు జరుగు విధముగా తగు చర్యలను తీసుకొనవలసినదిగా ఆదేశించడమైనది. యిందుతో జతపరచబడిన Status of Day end Process in PACS ప్రొఫార్మాను పూర్తి చేసి ప్రతి రోజు సంబంధిత డి.సి.పి.సి కార్యాలయములకు పంపవలెను. డి.సి.పి.సి AGM లు మీ మీ పరిధిలో బ్రాంచీలయందు పి.ఎ.సి.యస్ కంప్యూటరైజేషన్ ప్రాజెక్టు పూర్తి స్థాయిలో అమలు జరుగు లాగున తగు చర్యలను తీసుకొనవలసినదిగా ఆదేశించడమైనది.

Encl: 1. Certificate of Surrender -Manual Receipt Books.
2. Status of Day end Process in PACS.

ముఖ్య కార్యనిర్వహణాధికారి

టు
జిల్లాలోని అందరు బ్రాంచి చీఫ్ మేనేజర్లు/మేనేజర్లు మరియు సూపరువైజర్లు.
" అన్ని పి.ఎ.సి.యస్‌ల ముఖ్య కార్యనిర్వహణాధికారులు.
" అన్ని డి.సి.పి.సి కార్యాలయములకు.
నకలు : అందరు ఎ.జి.యమ్‌లు, డి.జి.యమ్‌లు మరియు జి.యమ్‌లకు.